# ఐసీఎంఆర్ బృందం పర్యటన



రామగిరి : గ్రామస్తులతో మాట్లాడుతున్న ఐసీఎంఆర్ డాక్టర్ల బృందం

**రామగిరి (తిప్పర్తి) :** ఇండియన్ కౌన్సిల్ ఆఫ్ మెడికల్ రీసెర్చ్ (ఐసీఎంఆర్) కేంద్ర బృందం శుక్రవారం తిప్పర్తి మండలంలోని తానేదార్పల్లిలో పర్యటించింది. గ్రామీణులపై కరోనా వ్యాధి ప్రభావం ఏ విధంగా ఉందో తెలుసుకోవడానికి ఐసీఎంఆర్ డాక్టర్లు బృందాలుగా ఏర్పడి జిల్లాలోని కొన్ని ప్రాంతాలను ఎంచుకున్నారు. అందులో భాగంగా డాక్టర్ సారిక నేతృత్వంలో తానేదార్పల్లి వచ్చిన బృందం సభ్యులు గ్రామంలో నివాసం ఉంటున్న కొంత మంది నుంచి రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో మండల మెడికల్ ఆఫీసర్ డాక్టర్ అనూష, తహసీల్దార్ కృష్ణయ్య, ఎస్ఐ జి.సత్యనారాయణ, హెల్త్ సూపర్వైజర్ భాగ్యలక్ష్మి, పాల్గొన్నారు.

**నార్కట్పల్లి :** దేశ వ్యాప్తంగా కరోనా ర్యాండమ్ టెస్టుల్లో భాగంగా నార్కట్పల్లి మండలంలోని అక్కెనపల్లిలో ఐసీఎంఆర్ బృందం డాక్టర్ జైజైబాబు, సైంటిస్ట్ ఎఫ్.రాజీరెడ్డి, టెక్నిషియన్లు శుక్రవారం 40 మంది నుంచి రక్తనమూనాలు సేకరించారు. ఈ రక్త నమూనాలను పూణేలోని ల్యాబ్కు పంపనున్నట్లు తెలిపారు. వారి వెంట తహసీల్దార్ రాధ, అక్కెనపల్లి డాక్టర్ ప్రవీణ్, సర్పంచ్ మాదను చంద్రశేఖర్, ఉప సర్పంచ్ ముద్దం నిర్మల ఉన్నారు.

**కట్టంగూర్ :** మండల కేంద్రంలో శుక్రవారం ఐసీఎంఆర్ వైద్యుల ఆధ్వర్యంలో కట్టంగూర్కు చెందిన 40 మంది రక్త నమూనాలు సేకరించారు. కార్యక్రమంలో పీహెచ్సీ వైద్యాధికారి, ఆశవర్కర్లు ఉన్నారు.